ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.03.2024 సమయం: 1810 గంటలు

**1. ఉల్లిపాయల ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.**

**2. జూన్ 15 నాటికి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు సంబంధించి మరమ్మత్తులు పూర్తి చేయాలని క్రిష్టా రివర్ మేనేజ్మెంట్ బోర్డు-కేఆర్ఎంబీ ఆదేశించింది.**

**3.ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పోలీసులు అరెస్ట్ చేసిన భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు, హైదరాబాద్ నగర భద్రత విభాగం అదనపు డిసిపి తిరుపతన్నలకు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.**

**4. బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ చానెల్లు ఎలాంటి ఆధారాలు లేకుండానే అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు.**

ONION EXPORT

- ఉల్లిపాయల ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉల్లిపాయలు, దేశీయ మార్కెట్లో అందుబాటులో ఉంచడం, పెరుగుతున్న ధరలను పెరుగుదలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్

ట్రేడ్ డీజీఎఫ్ టీ ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపాయల ఎగుమతిపై మార్చి 31, 2024 వరకు ఉన్న నిషేధాన్ని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు కొనసాగుతుందని స్పష్టం చేసింది. గత సంవత్సరం డిసెంబర్ లో ప్రభుత్వం ఉల్లిపాయల ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

--డెస్క్

KRMB

-జూన్ 15 నాటికి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు సంబంధించి మరమ్మత్తులు పూర్తి చేయాలని క్రిష్టా రివర్ మేనేజ్మెంట్ బోర్డు-కేఆర్ఎంబీ ఆదేశించింది. కాగా..ప్రాజెక్టు భద్రత, నిఘా పర్యవేక్షణను సీఆర్ పీఎఫ్ కు అప్పగించింది. కాగా..గత పది సంవత్సరాల నుంచి నాగార్జున సాగర్ జలాశయ మరమ్మత్తు నిర్వహణను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. గత నాలుగు నెలలుగా మాత్రం నీటి పారుదల అధికారులు జలాశయ నిర్వహణలో పరిమితంగా జోక్యం చేసుకుంటున్నారు. కాగా..జలాశయంలోని ఆంధ్రప్రదేశ్ లో  విస్తరించిన భాగం యొక్క మరమ్మత్తును తామే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతుంది. ఈ నేపథ్యంలో సీఆర్ పీఎఫ్ బలగాలతో డ్యామ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

-SHANKER

**రిమాండ్ :**

-ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పోలీసులు అరెస్ట్ అయిన భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు, హైదరాబాద్ నగర భద్రత విభాగం అదనపు డిసిపి తిరుపతన్నలను

ఈ రోజు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కొంపల్లిలో న్యాయమూర్తి నివాసంలో నిందితులను హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించారు.. అనంతరం నిందితులను చంచల్ గూడ జైలుకు తరలించారు. ఐపీసీ సెక్షన్ -409, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆక్ట్ సెక్షన్ -70 కింద వీరిపై కేసులు నమోదు చేశారు. వీరు ఇరువురు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో-ఎస్ఐబీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసులుగా పని చేశారు. గతరాత్రి వారిని అరెస్టు చేశారు. కాగా..ఫోన్ ట్యాపింగ్ పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న కాలంలో ప్రతిపక్ష నాయకులపై అప్పటి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్న ఆరోపణలపై ఈ బృందం దర్యాప్తును ముమ్మరం చేసింది. గతంలో అరెస్టు అయిన ఎస్ఐబీ డీఎస్పీ డి.ప్రణీత్ రావు వాంగ్మూలం మేరకు ఈ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసి అరెస్టు చేశారు. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్య పాత్రారిగా అనుమానిస్తున్న రిటైర్డ్ పోలీసు అధికారి ప్రభాకర్ రావు పేరును చేర్చారు.

--ఎస్.డి.పి.

CONGREES

-పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఏప్రిల్ మొదటివారంలో హైదరాబాద్ నగర శివారులోని తుక్కుగూడలో భారీ బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించనుంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఈ సభలో పాల్గొని తెలుగులో అనువాదం చేసిన ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తారు. పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన తర్వాత జరుగుతున్న

మొదటి ఎన్నికల సభ ఇదే కానుంది. ఈ సభలో మరికొంతమంది ఏఐసీసీ నాయకులు పాల్గొనే అవకాశం ఉంది.

--పీఎన్

JOIN

-మాజీ వైమానిక దళాధిపతి ఆర్ కేఎస్ బదోరియా, ఏపీలోని వైఎస్ ఆర్ సీపీకి చెందిన ఎం.పి వెలగపల్లి  వర ప్రసాదరావు ఈ రోజు న్యూఢిల్లీలో బీజేపీలో చేరారు. బీజేపీ ప్రధాన  కార్యదర్శి వినోద్ తావుడే, కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ సమక్షంలో ఇరువురు నాయకులు పార్టీలో చేరారు.

-ఎన్.ఎస్.డి

రాజన్న సిరిసిల్ల జిల్లా

-కామారెడ్డి  జిల్లా ఎల్లారెడ్డి పట్టణ శివారులోని 1406 సర్వే నెంబరులో ఐటీఐకి కేటాయించిన స్థలాన్ని టాటా టెక్నాలజీ బృందం సభ్యులు  పరి శీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలతో టాటా టెక్నాలజీ అనుబం ధంగా అదనపు కోర్సులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రాజెక్ట్ మేనేజర్ శివరాజ్ తెలిపారు.

-- పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

బీఆర్ఎస్

బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఎలాంటి ఆ ధారాలు లేకుండాఅసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని బీఆర్ఎస్ కా

ర్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వార్తల పేరుతో అబద్దాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు. ఇది వ్యక్తిగతంగా తనతోపాటు, బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికే అలాంటి చానెళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

--ఎక్స్

కిషన్ రెడ్డి-స్క్రినింగ్

-ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సూచించారు. ఆరోగ్యమైన సమాజంతోనే ఆరోగ్య భారత్ సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. ఆయనీరోజు హైదరాబాద్ కింగ్ కోఠికచ్చి భవన్ లో కచ్చి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ చెకప్ క్యాంపు ను ప్రారంభించారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే.. నివారణ సులభతరమవుతుందని అన్నారు. .

--ప్రెస్ నోట్

టీబీ డే

- ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు మార్చి 24న క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటారు. క్షయ వ్యాధి గురించి, వ్యాధి వ్యాప్తి నివారణ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాలి. క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియం మైకో బాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. మూత్రపిండాలు వెన్నుపూస మెదడు వంటి ఇతర భాగాలను కూడా టిబి ప్రభావితం చేయవచ్చు. బలహీనపడిన రోగనిరోధక వ్యవస్థ మధుమేహం పోషకాహార లోపం, పొగకు వినియోగం వంటివి వ్యాధి మరింతగా ముదిరెందుకు దోహదం చేసే అంశాల్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా భారత్ లో వయోజనులపై టీబీ వ్యాక్సిన్ క్లినికల్ ప్రయోగాలను ప్రారంభించినట్లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రకటించింది మానవ శరీరంలోని జన్యు కణాల నుంచి తీసిన తొలి vaccine ను ఆ సంస్థతో కలిసి ప్రయోగాలు నిర్వహిస్తున్నామని భారత బయోటెక్ ఒక ప్రకటనలో తెలిపింది.

--ఎన్.ఎస్.డి

క్షయ రహిత

-క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు పాటు పాడాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి  ఆవుల సుమన్ మోహన్ రావు పిలుపునిచ్చారు.ప్రపంచ (టిబి) క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లోని ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ  కార్యాలయంలో  ప్రపంచ క్షయ (టిబిడే  )దినోత్సవం నిర్వహించారు.

--పిటిసి రాజన్న సిరిసిల్ల జిల్లా

SAY NO TO DRUGS

హైదరాబాద్ నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో డీవైఎఫ్ ఐ –ఎస్ఎఫ్ఐ నిర్వహించిన షహీద్ భగతసింగ్ స్మారక యువజనోత్సవాల ముగింపు సభలో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....డ్రగ్స్ లేని సమాజం నిర్మాణానికి డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ వల్ల కుటుంబ కలహాలు జరుగుతున్నాయని అన్నారు.

--పీఎన్

లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

-జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు బ్రహ్మపుష్కరిణి ( కోనేరు) లో శ్రీ యోగానంద నారసింహునికి తెప్పోత్సవం , డోలోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక హంస వాహనం మీద స్వామివారిని ఆసీనుల చేసి బ్రహ్మపుష్కరిణి లో తెప్పోత్సవం నిర్వహించి అనంతరం ఊయలలో డోలోత్సవం నిర్వహించారు.

--పీటీసీ, జగిత్యాల జిల్లా

FLAGMARCH

-రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లోని చారిత్రాత్మక చార్మినార్ వద్ద పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సీఆర్ పీఎఫ్ కు చెందిన మహిళా ప్లాటూన్ కూడా పాల్గొంది. శాలిబండ నుంచి ప్రారంభమై లాడ్ బజార్ వద్ద ముగిసింది. శాంతిభద్రతలకు, విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు  చెప్పారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని, దొంగతనాలు పాల్పడేవారిని వదిలిపెట్టేదిలేనది హెచ్చరించారు.

--ఎస్.డి.పి

WEATHER

-రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలో 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న ఏడు రోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటుందని ఈ రోజు తెలిపింది. గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షం కురిసిందని తెలిపింది. నిన్న ఆదిలాబాద్ లో గరిష్టంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

--పీఎన్

**HEADLINES**

1. Union Finance Minister Nirmala Sitharaman says suitable and timely policy decisions and Economic Reforms helped India steer away from Covid Crisis.
2. A city court sents two Telangana police officials to judicial custody for 14 days in phone-tapping and destruction of evidence case.
3. Centre extends export ban on onion till further orders.